www.PapaCambridge.com

UNIVERSITY OF CAMBRIDGE INTERNATIONAL EXAMINATIONS
General Certificate of Education Advanced Level

**TELUGU** **9690/02**

Paper 2 Reading and Writing **October/November 2010**

**1 hour 45 minutes**

Additional Materials: Answer Booklet/Paper

**READ THESE INSTRUCTIONS FIRST**

If you have been given an Answer Booklet, follow the instructions on the front cover of the Booklet.
Write your Centre number, candidate number and name on all the work you hand in.
Write in dark blue or black pen.
Do not use staples, paper clips, highlighters, glue or correction fluid.

Answer **all** questions.
Write your answers in **Telugu** on the separate answer paper provided.
Dictionaries are **not** permitted.
You should keep to any word limits given in the questions.

At the end of the examination, fasten all your work securely together.
The number of marks is given in brackets [ ] at the end of each question or part question.

**ఈ సూచనలను ముందుగా చదవండి.**

మీకిచ్చిన సమాధాన పత్రంలోని ముఖపత్రం మీది సూచనలను పాటించండి.
నిర్దేశించిన స్థలాలలో మీ సమాధాన పత్రం/పత్రసంపుటి మీద మీ పేరు, కేంద్రం సంఖ్య, అభ్యర్థి సంఖ్య రాసి నింపండి.
ముదురు నీలం లేదా నలుపు రంగు సిరా కలాలనే వాడండి.
స్టేపిల్సు, పేపరు క్లిప్పులు, హైలైటర్లు, గ్లూ లేదా చెరుపుడు ద్రవాలు వాడకండి.

**అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
అందించిన సమాధాన పత్రంలో మీ సమాధానాలను **తెలుగులో** రాయండి.
పదకోశాలకు అనుమతి లేదు.
ప్రశ్నల్లో సూచించబడ్డ పదపరిమితిని పాటించండి.
పరీక్ష కాగానే సమాధాన పత్రాలను అన్నిటినీ ఒకటిగా గుదికూర్చి కట్టండి.
ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నాంశానికి చివర [ ] కుండలీకరణం గుర్తుల్లో గుణాలు సూచించబడ్డాయి.

This document consists of **5** printed pages and **3** blank pages.

DC (CW/DJ) 30550/4
© UCLES 2010
UNIVERSITY *of* CAMBRIDGE
International Examinations

**[Turn over**

www.PapaCambridge.com

## విభాగం 1

ముందుగా ఈ మొదటి పాఠ్యాన్ని చదివి, ఆ తరువాత అడిగిన ప్రశ్నలకు **తెలుగులో** జవాబులు రాయండి.

### నీతి – నైతిక జీవనం

నీతి అంటే నడిపించేది అని అర్థం. నీతి సమాజాన్ని నడిపిస్తుం దన్నమాట. అంటే మనుషులు - సమాజం లోని సభ్యులు - నీతిగా ప్రవర్తిస్తూ ఉంటే సమాజం చక్కగా నడుస్తుంది. సమాజం అంటే మనుషుల సమూహమే కదా! నీతిగా జీవించటమే నైతిక జీవనం అవుతుంది.

'నీతి' అనేది ఏ ఒక్క అంశానికో సంబంధించిన విషయం కాదు. అన్నిటా సక్రమంగా బతకటమే నీతి. అందరూ సక్రమంగా బతుకుతుంటే సమాజం సక్రమంగా బతుకుతుంది. మనుషులు సక్రమంగా బతకకపోతే సమాజం పతన మౌతుంది; విచ్ఛిన్నం అవుతుంది.

ఈ నీతి అనేది ఎవరో ఒకరు చేసే నిబంధన కాదు; ఒకరు మాత్రమే ప్రవర్తించే విధానం కూడా కాదు. సమాజం మొత్తం పాటించే విధానం అది. అట్లా ఒక సమాజం మొత్తం పాటించే విధానమే నీతి అవుతుంది. ఆ విధంగా అది సమాజాన్ని నడుపుతుంది. సమాజంలోని వారెవరైనా ఆ విధానాన్ని - అంటే నీతిని - కాదని తమ ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే సమాజం వారిని తప్పు పడుతుంది. దోషులుగా గుర్తిస్తుంది. అటువంటి ప్రవర్తన ఇతరులకు హాని కలిగించేది అయితే శిక్ష కూడా విధిస్తుంది. వారి ప్రవర్తన సమాజానికి నష్టం కలిగించే దైనప్పుడు కూడా శిక్ష విధిస్తుంది.

సాధారణంగా ప్రజల నడవడి నీతిమంతంగానే ఉంటుంది. సమాజాన్ని నడిపించే నీతి మార్గాన్నే వారు అనుసరిస్తూ ఉంటారు. ఆ మార్గాన్నించి పైదొలగి చరించే వారు తక్కువగా ఉంటారు. అందువల్లనే సామాన్య మానవుల సాంఘిక జీవనంలో అలజడులు తక్కువగా ఉంటాయి. నీతి ఎన్నో స్థాయిలలో ఉంటుంది. మామూలుగా లోకంలో మనం కొన్ని నీతి వాక్యాలు వింటూ ఉంటాం. అవి అన్నీ సమాజం సక్రమంగా నడవటానికి కావలసిన విధి విధానాలను తెలిపేవే. ఉదాహరణకు - అబద్ధా లాడకూడదు; నిజాయితీగా బతకాలి అనేది ఒక నీతి. దీనికి సమాజాలు అన్నీ గొప్ప విలువను ఇచ్చి గౌరవిస్తాయి.

అబద్ధాలు చెప్తే ఏం జరుగుతుంది? ఎవరూ కూడా తమ మాట మీద నిలబడకపోతే ఏం జరుగుతుందో ఒక్క సారి ఆలోచించండి. ఉదాహరణకు, నాగరాజు అనే విద్యార్థికి నిఘంటువు అవసరం అయింది. అది అతని దగ్గర లేదు. అప్పుడు నిఘంటువు ఉన్న గోవింద్ అనే మరొక విద్యార్థి దగ్గరికి వెళ్ళి, రెండు రోజుల్లో ఇచ్చేస్తాను అని చెప్పి నిఘంటువు అడిగాడు. గోవిందు నాగరాజుకు నిఘంటువు ఇచ్చాడు. నాగరాజు తన పని అయిపోగానే ఆ నిఘంటువును గోవిందుకు తిరిగి ఇచ్చేస్తాడు కదా! అట్లా ఎందుకు ఇచ్చేస్తున్నాడు? 'ఇది నా పుస్తకం కాదు; నా అవసరానికి గోవిందు దీన్ని నాకు ఇచ్చాడు. నేను దీన్ని తిరిగి అతనికి ఇవ్వాలి' అనే ఒక నీతి అతనికి తెలియకుండానే నాగరాజు మీద ప్రభావం చూపించింది అన్నమాట. ఇది అతని చుట్టూ ఉన్న సమాజం నించే అతనికి అబ్బింది.

నాగరాజు నిఘంటువును గోవిందుకు ఇవ్వకపోతే అప్పుడు ఏం జరుగుతుంది? నాగరాజు మాట ఎవ్వరూ విశ్వసించరు. భవిష్యత్తులో అతనికి ఏవైనా అవసరాలు వస్తే ఎవరూ సహాయం చెయ్యటానికి ముందుకు రారు. దాదాపుగా అతన్ని ఎరిగిన వారందరూ అతన్ని దూరంగా ఉంచుతారు. అది అతనికి ఎంత నష్టం కలిగిస్తుందో ఆలోచించండి. ఇదే విధానం - అంటే మాట నిలబెట్టుకోలేని పద్ధతి - ఎక్కువ మందిలో వ్యాపించింది అనుకోండి. అప్పుడు సమాజంలో వ్యక్తులు ఒకరినొకరు నమ్మలేని పరిస్థితి నెలకొంటుంది. అప్పుడు బలహీనులకు సమాజం నించి లభించవలసిన రక్షణ లభించదు. క్రమంగా బలవంతులు బలహీనులను అణచివేసే ఒక ఆటవిక నీతి రాజ్యం చేస్తుంది. అందువల్ల నీతి, నైతిక జీవనం అనేవి సమాజం సక్రమంగా నడవటానికి ఎంతో ముఖ్యమైనవి అని అన్ని సమాజాలు గట్టిగా విశ్వసిస్తున్నాయి.

www.PapaCambridge.com

**1** కింద ఇచ్చిన పదాలు/పదబంధాలు మీది పాఠ్యంలో వచ్చాయి. వాటికి సమానమైన అర్థాన్నిచ్చే పదాలను/పదబంధాలను రాయండి.

మాదిరి: విచ్ఛిన్నం
ఉత్తరం: కకావికలు

(అ) విధానం [1]
(ఆ) పాటించే [1]
(ఇ) హాని [1]
(ఈ) ఒకరినొకరు [1]
(ఉ) విశ్వసిస్తున్నాయి [1]

[మొత్తం గుణాలు 5]

**2** కింది గీట్లు గలవాటిని సూచించిన విధంగా భాషా రూపాలను మార్చి, వాక్యాలను సరి చేసి రాయండి.

మాదిరి: నీతిగా జీవించటమే నైతిక జీవనం <u>అవుతుంది</u>.(క్రియాపదాన్ని ప్రశ్నార్థకంగా మార్చండి.)
ఉత్తరం: నీతిగా జీవించటమే నైతిక జీవనం <u>అవుతుందా</u>?

(అ) సమాజంలోని సభ్యులు నీతిగా <u>ఉంటే</u> సమాజం చక్కగా <u>ఉంటుంది</u>.
(క్రియాపదాలను వ్యతిరేకరూపాలుగా మార్చండి.) [1]
(ఆ) <u>*ఇష్టానుసారం*</u> : (సంధి విడదీసి రాయండి.) [1]
(ఇ) <u>*నైతిక జీవనం*</u> : (సమాసాన్ని సరిగా విడదీసి రాయండి.) [1]
(ఈ) <u>*నాగరాజు నిఘంటువును గోవిందుకు ఇవ్వకపోతే అప్పుడు ఏం జరుగుతుంది?*</u>
(ఈ వాక్యాన్ని రెండు సంపూర్ణ వాక్యాలుగా విడదీసి రాయండి.) [1]
(ఉ) ఆ మార్గాన్నించి <u>*వైదొలగి చరించే*</u> వారు తక్కువగా ఉంటారు.
(*కింది గీటు గల పదాల స్థానంలో* <u>*అనుసరించని*</u> అనే పదాన్ని ఉపయోగించి వాక్యాన్ని తిరగరాయండి.) [1]

[మొత్తం గుణాలు 5]

**3** మీది పాఠ్యంలోని వాక్యాలనే మక్కికి మక్కి దించకుండా కింది ప్రశ్నలకు **తెలుగు**లో మీ సొంత వాక్యాలలో సమాధానాలు రాయండి.

(ప్రతి ప్రశ్న చివర గుణాలు గుర్తించబడ్డాయి. భాషా పాటవానికి అదనంగా 5 గుణాలు ఉన్నాయి. వెరసి ఈ ప్రశ్నకు మొత్తం 15 + 5 = 20 గుణాలు.)

(అ) నీతి అంటే ఏమిటో వివరించండి. [2]

(ఆ) సమాజం ఎటువంటి పరిస్థితులలో పతన మౌతుంది? [2]

(ఇ) సమాజం ఎటువంటివారిని తప్పుపడుతుంది? వారిని ఎటువంటి పరిస్థితులలో శిక్షిస్తుంది? [3]

(ఈ) ప్రజల సాధారణ నడవడికను గురించి రాయండి. [2]

(ఉ) లోకంలో మనం వినే నీతి వాక్యాలు ఏం తెలుపుతాయి? వాటిని సమాజాలు ఎట్లా తీసుకుంటాయి? [2]

(ఊ) మనుషులు తమ మాట మీద నిలబడకపోతే ఏం జరుగుతుందో వివరించండి. [4]

[మొత్తం గుణాలు 20]

## విభాగం 2

ఇప్పుడు ఈ దిగువ నున్న రెండో పాఠ్యాన్ని చదివి, ఆ తరువాత అడిగిన ప్రశ్నలకు **తెలుగులో** జవాబులు రాయండి.

www.PapaCambridge.com

### పౌరనీతి

వ్యక్తి జీవితంలోనూ సమాజ జీవితంలోనూ నీతి, నైతిక వర్తనం ఎంత ముఖ్యమో జాతి జీవనంలో పౌర నీతి అంత ముఖ్యం. మనం అందరం మానవులం. మానవులు సంఘజీవులు. అంటే మానవులలో ప్రతి ఒక్కరూ సంఘంలో ఒక సభ్యుడు/సభ్యురాలుగా మాత్రమే జీవించగలరు. అట్లా జీవించటానికి అన్ని సమాజాలూ కొన్ని పద్ధతులను ఏర్పాటు చేసుకుంటాయి. అవి సంప్రదాయంలో భాగంగా ఏర్పడి సమాజం ఆరోగ్యవంతంగా నడవటానికి తోడ్పడతాయి.

అదే విధంగా నేడు ఆధునిక కాలంలో ఏర్పడ్డ రాజకీయ పరిపాలనా వ్యవస్థలో జాతులు (nations) గా ఏర్పడిన దేశాలన్నీ తమతమ పరిపాలనా నిర్వహణకు, పౌర జీవనానికి మార్గదర్శకంగా ఏర్పరచుకున్న విధానమే రాజ్యాంగం (constitution) అంటే. జాతి మనుగడకు మార్గదర్శకం అయినది కనుక రాజ్యాంగాన్ని పౌరు లందరూ గౌరవించాల్సి ఉంటుంది. రాజ్యాంగం నిర్దేశించిన విధంగా నడుచుకోవాల్సి ఉంటుంది కూడా.

చాలా ప్రజాస్వామ్య దేశాలలో రాజ్యాంగం పౌరులకు కొన్ని బాధ్యతలను, హక్కులనూ ప్రసాదిస్తుంది. ఆ బాధ్యతలను పౌరు లందరూ నెరవేర్చటానికి తప్పని సరిగా కృషి చేయవలసి ఉంటుంది. అదే విధంగా పౌరు లందరికీ రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు పొందే అధికారం ఉంటుంది. ఆ హక్కులను కాదనే అధికారం ఎవరికీ ఉండదు. ఆ విధంగా రాజ్యాంగం ప్రసాదించే హక్కులను రాజ్యాంగ హక్కులు (constitutional rights) అంటారు. ఈ హక్కులను పౌర మరియు రాజకీయ హక్కులు (civil and political rights) అని కూడా అంటారు. వీటి ద్వారా పౌరుల వ్యక్తిగత భద్రతకు, రక్షణకు హామీ లభిస్తుంది. చట్టం ముందు కుల మత లింగ వివక్ష లేకుండా అందరూ సమానంగా గుర్తించబడతారు. అందరికీ సహజ న్యాయం అందేందుకు హామీ దొరుకుతుంది. పౌరులు పొందే వ్యక్తిగతమైన హక్కులలో వ్యక్తుల భౌతిక భద్రత, ఆంతరంగికత హక్కు (rights to privacy) మత స్వేచ్ఛ, భావ స్వేచ్ఛ, వాక్స్వాతంత్ర్యం మొదలైనవాటిని పేర్కొన వచ్చు. సామాజికంగా చెప్పవలసి వస్తే, వ్యక్తులు కొందరు కలిసి ఒక సమాజం లేదా సమితిగా ఏర్పడటానికి, సమావేశాలు ఏర్పరచుకోటానికి స్వేచ్ఛ ఉంటుంది. అట్లాగే, వార్తాపత్రికల స్వేచ్ఛ కూడా సమాజపరమైనదే నని చెప్పవచ్చు. న్యాయపరమైన హక్కులలో అనవసరపు ప్రభుత్వ జోక్యం నుంచి స్వేచ్ఛ, నేరారోపణను ఎదుర్కొనే టప్పుడు సహజ న్యాయం ప్రకారం విచారించబడే హక్కు, అపీలు చేసుకునే హక్కు, రాజకీయ ప్రక్రియలో పాల్గొనే హక్కు లభిస్తాయి. రాజకీయ ప్రక్రియలో పాల్గొనే హక్కు వల్ల పౌరులందరూ ఎన్నికలలో పోటీ చేసే హక్కు, వోటు హక్కు పొందుతారు.

పౌరహక్కులకు మానవ హక్కులకు సంబంధం ఉన్నప్పటికీ వాటి మధ్య గల ప్రధానమైన భేదం అవి ఎవరి పట్ల అమలు చేయబడతాయి అనేదాని మీద ఆధారపడి ఉంటుంది. పౌర హక్కులు ఒక దేశానికి చెందిన పౌరులకు మాత్రమే వర్తిస్తాయి. అంటే ఒక దేశపు రాజ్యాంగం గుర్తించిన పౌర హక్కులు ఆ దేశ పౌరులకు మాత్రమే వర్తిస్తాయి. మానవ హక్కులు మానవు లందరికీ వర్తిస్తాయి.

పౌర హక్కుల క్రమ వికాసంలో 1215 లో వచ్చిన మేగ్నకార్టాతో మొదలుకొని, 1689 లో వచ్చిన 'ది ఇంగ్లీష్ బిల్ ఆఫ్ రైట్స్' వరకు ప్రాథమిక దశ కాగా, 1789 లో ఫ్రాన్స్ దేశం తన పౌరులకు పౌరహక్కులను స్థిరపరుస్తూ ప్రవేశ పెట్టిన 'ది డిక్లరేషన్ ఆఫ్ ది రైట్స్ ఆఫ్ మాన్ అండ్ ఆఫ్ ది సిటిజెన్', అదే సంవత్సరంలో అమెరికా ప్రవేశపెట్టిన 'ది బిల్ ఆఫ్ రైట్స్' అనేవి పరిణత దశగా చెప్పవచ్చు.

www.PapaCambridge.com

**4** కింది ప్రశ్నలకు **తెలుగులో** సమాధానాలు రాయండి. పాఠ్యం లోని వాక్యాలనే మక్కికి మక్కి దించకుండా మీ సొంత వాక్యాలలో రాయండి.

(ప్రతి ప్రశ్న చివర గుణాలు గుర్తించబడ్డాయి. భాషా పాటవానికి అదనంగా 5 గుణాలు ఉన్నాయి. వెరసి ఈ ప్రశ్నకు మొత్తం 15 + 5 = 20 గుణాలు.)

(అ) సమాజాలు ఆరోగ్యవంతంగా నడవటానికి తోడ్పడేవి ఏవి? [2]

(ఆ) రాజ్యాంగం అంటే ఏమిటి? [2]

(ఇ) రాజ్యాంగం పట్ల పౌరులు ఎట్లా నడుచుకోవాలి? [2]

(ఈ) రాజ్యాంగ హక్కుల వల్ల పౌరులకు ఏం లభిస్తాయి? [3]

(ఉ) పౌర హక్కులు మానవ హక్కులు : వీటి మధ్య ఉన్న భేదం దేని మీద ఆధారపడి ఉంటుంది? అది ఏమిటి? [2]

(ఊ) పౌర హక్కుల పరిణామ క్రమం గురించి రాయండి. [4]

[మొత్తం గుణాలు 20]

**5** కింది ప్రశ్నకు **తెలుగులో** సమాధానం రాయండి. మీ సమాధానం 140 పదాలకు మించరాదు.

(ప్రశ్న చివర గుణాలు గుర్తించబడ్డాయి. భాషా పాటవానికి అదనంగా 5 గుణాలు ఉన్నాయి. వెరసి ఈ ప్రశ్నకు మొత్తం 15 + 5 = 20 గుణాలు.)

పై రెండు పాఠ్యాలను చదివిన తర్వాత సమాజాన్ని, దేశాలను సక్రమంగా నడిపించే విధానాన్ని గురించి మీ స్పందనను తెలపండి. [15]

[మొత్తం గుణాలు 20]

BLANK PAGE

www.PapaCambridge.com

**BLANK PAGE**

www.PapaCambridge.com

**BLANK PAGE**

www.PapaCambridge.com

Permission to reproduce items where third-party owned material protected by copyright is included has been sought and cleared where possible. Every reasonable effort has been made by the publisher (UCLES) to trace copyright holders, but if any items requiring clearance have unwittingly been included, the publisher will be pleased to make amends at the earliest possible opportunity.

University of Cambridge International Examinations is part of the Cambridge Assessment Group. Cambridge Assessment is the brand name of University of